www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 24, మే 2025

పేజీలు: 04



నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరెడ్డి

# నాయకుల కలయిక సరే..

# సమన్వయం సాధ్యమేనా?

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపడేనా?
- అయోమయంలో కాంగ్రెస్ శ్రేణులు

## కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో భిన్న వాదనలు వినిపించిన చిన్నారెడ్డి, మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్‌న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

వనపర్తి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీలో నాయకుల కలయిక మొదలైనా సమన్వయంపై సందేహాలు నెలకొంటున్నాయి. 16 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ల మధ్య విభేదాలు బాహాటంగానే గతంలో వెలుగులోకి రావడంతో పాటుగా వివిధ అభివృద్ధి పనుల పర్యటనకు వచ్చిన మంత్రుల ఎదుటే నిరసనలు, వాదులాటలు, వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో ఇరువురి నాయకుల మధ్య దూరం పెరిగిందనే భావన పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతూ వస్తోంది. ఈ దశలోనే పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా పిసిసి పరిశీలకుల సమక్షంలో ఈ నెల 21న వనపర్తిలో కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేబినెట్ హెూదాలో ఉన్న ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేయడంతో కాంగ్రెస్‌లో అంతర్గతంగా ముసలం ఉందనే ముచ్చట వెలుగులోకి వచ్చింది. నియోజకవర్గానికి దశలవారీగా 3వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించనున్నారు. ఇందుకోసం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ కమిటీల నిర్వహణ, కూర్పు పై తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, సమాచారం ఇవ్వకుండా కమిటీలు వేసినా ఎమ్మెల్యే మేఘారెడ్డి తనకు దూరం కాలేదని చిన్నారెడ్డి అనడం రాజకీయాల్లో

మిగతా 2లో..



# నాయకుల కలయిక సరే.. సమన్వయం సాధ్యమేనా?



(మొదటిపేజీ తరువాయి..)

ఆసక్తి రేపింది. సమన్వయం కుదిరితే ఇరువురి నాయకుల మధ్య చిన్నారెడ్డి ఇలాంటి అసహనమైన మాటలు మాట్లాడే వారు కాదని పైపైకి నాయకుల కలయిక జరుగుతున్నా పార్టీలో సమన్వయం లేదనేది స్పష్టంగా కనిపిస్తోంది. ఇందిరమ్మ కమిటీల ఎంపికలోనే చిన్నారెడ్డికి సమాచారం లేనప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ పరిస్థితి ఎలా ఉంటుందని చర్చ విస్తృతంగా సాగుతోంది. పీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పూర్తి స్థాయిలో ఇరువురి మధ్యలో విభేదాలను తొలగించి ఎవరి స్థాయిలో వారికి ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా కార్యకర్తలు, నాయకుల ఆమోదానికి అనుగుణంగా బాధ్యతలు అప్పగిస్తే పార్టీ బలపడుతుందనే ప్రచారం కాంగ్రెస్ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. అలా కాకుండా విస్తృత స్థాయి సమావేశంలో కలయికకే పరిమితమైతే సమన్వయం ఎలా సాధ్యమవుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాత్రం పార్టీకి విధేయతగా పనిచేసే వారికి, ప్రజల్లో గుర్తింపు ఉన్నవారికి, కష్టపడే వారికి పదవులు ఇప్పించాలనే యోచనలో ఉన్నట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు. ఈ సందర్భంలోనే ఎమ్మెల్యే నిర్ణయం సరైనదైనప్పటికీ ఇరువురి పెద్ద నాయకుల మధ్య సమన్వయం కుదిరితేనే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కాగడా వెలుగుతుందనే భావన వ్యక్తమవుతోంది.







# నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే23:

శుక్రవారం పలు మండలాలలో వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సిరెడ్డి. నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం ఔసాల్ తండా, పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలోని ఫంక్షన్ హాల్, రాయపర్తి మండలం జగన్నదపల్లి దుబ్బ తండా, గుబ్బడి తండా, వరంగల్ ఉప్పరిపల్లి క్రాస్ రోడ్డులో ఉన్న ఫంక్షన్ హాల్లో నిర్వహించబడిన పలు వివాహ మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను వారు స్వయంగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖశాంతులతో కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకల్లో పాల్గొన డం ద్వారా ప్రజల మధ్య అనుబంధం పెరిగేలా చూసే తన విధిగా భావిస్తున్నట్టు వారు తెలిపారు. ఒక్కొక్క కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలసి, వారి సంతోషాలను పంచుకోవడం తనకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని వారు అన్నారు. వివాహం అనేది జీవితంలో ఎంతో పవిత్రమైన క్షణమని, దాన్ని సమర్థవంతంగా జరుపుకోవడం ప్రతి కుటుంబానికీ గౌరవమైన విషయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.











## ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):


ఇంటి పరిసరాల్లో దోమలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిం చాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారు లను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని నాగవరం 5,10వ వార్డులో మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు. వర్షపు నీరు కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, పడేసిన సీసా మూతలలో నిలిచిన నీటిలో డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టి పెరుగుతాయని అందువల్ల ఇళ్ల పై కప్పు, పరిసరాల్లో ఎక్కడా నిలువ నీరు ఉండకుండా పాటు శుక్రవారం ప్రజలు వారి ఇళ్లలో నీరు పారబోసే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇళ్లల్లో ఎవరికైనా జ్వరం, జలుబు, గొంతునొప్పి వంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. మరో వారం రోజుల్లో వర్షాకాలం ప్రారంభం అవుతుందని, దోమల వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.డెంగీ, మలేరియా, చికెన్ గునియా వంటి ప్రాణాంతక వ్యాధులు దోమల వల్ల వస్తుందని అందువల్ల దోమల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ స్వయంగా ఇల్లిల్లు తిరుగుతూ పారిశుధ్యాన్ని పరిశీలించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించారా అని ఆరా తీశారు.మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ పరిమళ ఆశ వర్కర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## అమ్మపల్లికి నిధులు మంజూరు

- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్):



మండల పరిధిలోని అమ్మపల్లిలో వివిధ అభివృద్ధి పనులకు ఒక కోటి 42 లక్షలు మంజూరైనట్లు మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. యుపిఎస్ పాఠశాల నూతన భవనాలకు ఒక కోటి 10లక్షలు, గ్రామ పంచాయతీ భవనానికి 20 లక్షలు, అంగన్వాడి భవనానికి 12లక్షల రూపాయలను ఎమ్మెల్యే మేఘారెడ్డి మంజూరు చేయించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు.

### గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆంజనేయులు

కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలలో భాగంగా శుక్రవారం అమ్మపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్ రెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

